మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# సీఎంఆర్‌ఎఫ్‌తో భరోసా..

## పేదలు సంక్షేమమే ఏజెండాగా ముందుకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 26 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నగరానికి చెందిన అర్హులైన లబ్ధిదారుల కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతర గతి కుటుంబాలకు వైద్య ఖర్చులు తీవ్రమైన భారంగా మారుతున్న ఈ కాలంలో సీఎంఆర్‌ఎఫ్ పథకం ప్రజల కు ఒక పెద్ద భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనారోగ్య కారణంగా ఏ కుటుంబమూ ఆర్థికంగా కుంగిపో కుండా ప్రభుత్వం ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సహాయంగా అందిస్తోందని ఆయన తెలి పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా నేరుగా లబ్ధిదారుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు అవసర మైనప్పుడు వెంటనే స్పందించే ప్రజాప్రతినిధిగా క్యాంపు కార్యాలయాన్ని ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా తీర్చిదిద్దామని, సీఎంఆర్‌ఎఫ్ సహాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తాము నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రజల ఆరో గ్యం, పేదలసంక్షేమమే తమ అజెండాగా ముందుకు సాగుతున్నామని, అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటున్నానని –మిగతా3లో..


నకిలీ విత్తనాలను పట్టుకున్న పోలీసులు

# నకిలీ విత్తనాల పట్టివేత

## రూ.1కోటి విలువైన 10టన్నుల హెచ్‌టి విత్తనాలు

**నారాయణపేట జనవరి 26 ప్రభాతవార్త :** జిల్లాలో అక్రమ నకిలీ విత్త నాల వ్యాపారంపై ఉక్కుపాదం మోపినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్ తెలి పారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టినట్లు చెప్పారు బండగొండ, భూనీడ్ గ్రామాల్లో సంయుక్త దాడులు నిర్వహించారు. జిల్లా పోలీసులు, టాస్క్ ఫోర్స్, వ్యవసాయశాఖ అధికారులు కలిసి ఈఆపరేషన్ నిర్వహించారు. ఈ దా డుల్లో 100 క్వింటాళ్ల నకిలీ హెచ్‌టి పత్తి విత్తనాలను నిందితుల ఇళ్ల నుండి స్వాధీనం చేసుకున్నారు. వి.బాలకృష్ణ నాయుడు, శశివర్ధన్ నాయుడు అనే తండ్రీ కొడుకులను నిందితులుగా గుర్తించారు. ఈ ఘట నపై నారాయణపేట రూరల్ మరియు మద్దూరు పోలీస్ స్టేషన్లలో రెం డు కేసులు నమోదు చేశారు. నిందితులు విత్తనాలను అక్రమంగా రవా ణా చేసి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ప్రధాన నిందితుడికి గతంలో కూడా ఇలాంటి కేసులు ఉన్నట్లు పోలీసు లు వెల్లడించారు. రైతులను మోసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్యాకింగ్ లేని లేదా అనుమానాస్పద విత్తనాలు కొనవద్దని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని కోరారు. గుర్తింపు పొందిన దుకాణా ల్లోనే విత్తనాలు కొనుగోలు చేసి, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. ఈ కేసును ఛేదించిన డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో పనిచేసిన పేట, కోస్గి సీఐలు, ఎస్ఐలు విజయ్ కుమార్, రాముడు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పురుషోత్తం, ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసు, వ్యవసాయ శాఖ బృందాలను ఎస్పీ అభినందించారు.


రైతులకు సబ్సిడిపై పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

# రైతు సంక్షేమమే ధ్యేయం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## సబ్సిడీపై రైతులకు పరికరాలు పంపిణీ

**మహబూబ్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయం గా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీని వాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా రైతుల ఉత్పా దకత పెంపొందించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవ సాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం మహబూబ్‌నగర్ మండ లంలోని ధర్మాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు అందించడం ద్వారా ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని అన్నా రు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పలు పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లునర్సింహారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు వినోద్‌కుమార్ పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ –మిగతా3లో..

## అభివృద్ధి సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం..

విద్యా వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

మెరుగైన ప్రభుత్వ విద్య వైద్యం

మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా

గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు


జాతీయ పతాకానికి వందనం చేస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి , ఎస్‌పి జానకీ, ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 26 ప్రభాతవార్త :** 77వ భారతదేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనం తరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై సందేశం ఇచ్చారు. మ నరాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం సంద ర్భంగా మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశంగా నిలవడానికి కారణభూతులైన రాజ్యాంగ నిర్మాతలకు, మహనీయ్యులదరికి నివాళులు అర్పిస్తూ, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కొన్ని అభివృ ద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా వివరించారు. వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా జిల్లాలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈసారి యాసంగి లో లక్షా ముప్పై నాలుగువేల ఎకరాలు సాగయిందని, రైతుభరోసా క్రింద వానాకాలం సీజనులో రెండు లక్షల పధ్నాలుగు వేల మంది రైతులకు 243 కోట్ల రూపా యలు, రైతుబీమా క్రింద 283మంది రైతుల నా మినీ ఖాతాలలో 14కోట్ల రూపాయలు జమ చేశాం. మొబై ల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ పైలట్ క్రింద 43వేల రైతులు లక్షన్నర యూరియా సంచులను బుక్ చేసుకున్నారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా 714ఎకరాలకు ఆయిల్‌పామ్ తోటల విస్తరణ, డ్రిప్పుకు 57లక్షల రాయితీ, కొత్త ఉద్యాన పంటలకోసం 1,394 ఎకరాలకు 129లక్షల రాయితితో మంజూరి ఇచ్చాం. పశు సంవర్ధకశాఖ ద్వారా ఎనిమిదిన్నర లక్షల పశువు లకు చికిత్సలు, 31 లక్షల పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. మత్స్యశాఖ ద్వారా ఈ సం వత్సరం 230 చెరువులలో 67 లక్షల చేప పిల్లలను వదలడం జరిగింది. జిల్లాలో ప్రమాదవశాత్తు మరణిం చిన 18మంది మత్స్యకారులకు 83లక్షల రూపాయ లు మంజూరు చేశాం. పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాలో 2,75,825 కార్డులకు దాదాపు 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నా. జిల్లాలో 35,950 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు 70,602 కార్డులలో 1,46,979 కుటుంబ సభ్యులను చేర్చడం జరిగింది. గత వానాకాలంలో 195 కేంద్రాల ద్వారా లక్షా నలభై మూడువేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 343కోట్ల రూపాయలు రైతులఖాతాలలో జమ చేశాం. సన్నధాన్యానికి 34 కోట్ల రూపాయలు బోనస్ చెల్లిం పు చేశాం. మహాలక్ష్మి పథకం కింద లక్షా రెండు వేల మంది 6 లక్షల గ్యాస్ సిలిండర్లు వినియోగించుకుని, 19 కోట్ల సబ్సిడీ పొందారు. మిషన్ భగీరథ క్రింద జిల్లాలో 1,50,113 ఇళ్లకు నల్లా కనెక్షన్ల ద్వారా నీటి సరఫరా చేస్తూ, ఈ వచ్చే వేసవిలో నీటి సమస్య రా కుండా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో 11,035 ఇందిరమ్మ ఇళ్ళు 552కోట్ల రూపాయల అంచనా విలువతో మంజూరయ్యాయి. 7,324 ఇండ్ల పనులు వివిధ దశలలో ఉన్నాయి. ఇప్పటి వరకు 144 కోట్ల రూపాయలు విడుదల కాబడ్డాయి. విద్యుత్ శాఖ గృహజ్యోతి కార్యక్రమం కింద 1,34,569 జీరో బిల్లు లు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం 74 కోట్ల రూపాయల సబ్సిడీ అందజేసింది. మహాలక్ష్మి పథకం క్రింద 2కోట్ల 94లక్షల మంది మహిళలు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుని 140కోట్ల లబ్ధి పొందారు. రహదారులు, భవనాల శాఖ క్రింద 81కోట్ల రూపాయలతో జిల్లా కేంద్రంలో కోర్టు సము దాయాల నిర్మాణం, 110 కోట్ల రూపాయలతో శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం ఎలివేటెడ్ కారిడార్‌తో ఘాట్ రోడ్డు, ఇతర పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో 16రోడ్లు 175 కిలోమీటర్లు హెచ్‌ఎఎం స్కీమ్ లో రహదారులు మరమత్తు చేయడానికి మంజూరు అయ్యాయి. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 3,150 పరిశ్రమలు 4,420 కోట్ల పెట్టుబడితో ముప్పైవేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. టి ప్రైడ్ ద్వారా ఎస్సీ లబ్దిదారులకు పది కోట్లు, ఎస్టీలకు 26 కోట్లు, దివ్యాంగులకు 183లక్షలు రాయితీ మంజూర యింది. టిజి ఐపాస్ క్రింద 828 ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలకు 2,531 అనుమతులు ఇవ్వడమైంది. భూ భారతి కొత్త చట్టం క్రింద రైతుల భూ సమస్యలను పరిష్కరించడం కోసం చర్యలు తీసుకుంటున్నాం. రెవెన్యూ క్లస్టరు గ్రామాలకు కొత్తగా గ్రామ పాలనాధికా రులను కూడా నియమించుకోవడం జరిగింది. జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఈ మధ్యనే ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీ పాలక వర్గాలు బాధ్యతలు తీసుకోవడం జరిగింది. 15 వ ఆర్థిక సంఘం నిధులు 11 కోట్ల 20 వేల రూపాయలు గ్రామ పంచాయతుల కు విడుదలయ్యాయి. సర్పంచుల శిక్షణ కొనసాగుతోం ది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 96 వేల చేయూత పెన్షన్ దారులకు 24 కోట్ల రూపాయలు పంపిణి చేశాం. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు 18వేల ఎస్‌హెచ్‌జిలకు వడ్డీ లేని ఋణాలు 20 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఇందిరా మహి ళాశక్తి క్రింద మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకు, మండల సమాఖ్యలకు ఆర్.టి.సి బస్సులు, బాలాన గర్, దేవరకద్ర మండలాలలో సోలార్ ప్లాంట్స్ వంటి చాలా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కొనసాగుతోందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఇప్పటివరకు 45వేల కుటుంబాలకు 13లక్షల 67వేల పనిదినాలు కల్పించడం జరిగింది. ఈ సంవత్సరం ఎన్‌ఆర్‌ఈజిఏ క్రింద కొత్తగా గ్రామ సంఘాలకు భవనాలు, గోడౌన్లు, స్కూళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్లు, కాం పౌండ్ వాల్స్ వంటి పనులు చేస్తున్నాం. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద మొక్కలు పెంచే లక్ష్యాన్ని 90% పూర్తి చేయడం జరి గింది. 20,000 శ్రీగంధం మొక్కలు ఉచితంగా రైతు లకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పిల్లలమర్రి ప్రాంతా న్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడానికి సుమా రు 5కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింద న్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ కింద 43 వేల మందికి 397కోట్లు ఆర్థికసహాయమందించామన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా మెరుగైన వైద్య సదుపా యాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు పెంచడం, 100 శాతం పిల్లలకు –మిగతా3లో..









# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

## భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


జాతీయ పతాకానికి వందనం చేస్తున్న కలెక్టర్ ఎమ్మెల్యే స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 ప్రభాతవార్త :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా, ప్రతి ఒక్కరికి నాణ్య మైన విద్య, వైద్యం అందించి వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, భారత రాజ్యాం గం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించి, దేశాభివృద్ధిలో భాగస్వాము లు కావాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం మహాలక్ష్మి పథకం". ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్‌టిసి పల్లెవెలుగు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు, ట్రాన్స్ జెండర్‌లకు 9 డిశంబర్, 2023 నుండి ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేసే వీలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్సును ముఖ్య అతిథులు సందర్శించి ప్రశంసించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యుల ద్వారా ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా సంఘాలకు రూ. 23.14 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కును అందజేశారు. జిల్లాలోని టిబి రోగులు పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగింది. అర్హులైన దివ్యాంగులకు ఉపకారణాల పంపిణీ లో భాగంగా ఐదు మూడు చక్రాల స్కూటీలు, నాలుగు లాప్టాప్ లు, రెండు 5జి స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు


జెండా కట్టె విరిగిపడుతున్న దృశ్యం

## గణతంత్ర దినోత్సవ

# వేడుకల్లో అపశృతి

రాష్ట్ర మంత్రి శ్రీహరికి తప్పిన పెను ప్రమాదం

జాతీయ జెండాను సరి చూడకుండా

అధికారుల నిర్లక్ష్యం పై మండిపడ్డ స్థానికులు

**మక్తల్ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడు కల్లో అపశృతి చోటు చేసుకుంది. మక్తల్ పట్టణ కేంద్రంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో జెండాకట్టె ఒకఅంతస్తుపై నుండి స్థానిక మక్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్ జెండా ఆవిష్కరిస్తుండగా తాడు లాగడంతో జెండా కట్టె సగానికి విరిగి పడింది. అక్కడే ఉన్న పశుసంవర్ధక యువజన సర్వీసులశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. విరిగిపడ్డ జెండా కట్టెను అలాగే పైకి అందించగా కార్యాల య సిబ్బంది విరిగి జెండా కట్టెకు జెండా ఉన్న – మిగతా3లో..


జడ్చర్ల మార్కెట్ యార్డును సందర్శించిన బిఆర్‌ఎస్ నాయకులు

# బిఆర్‌ఎస్ హయాంలో 5000 మెట్రిక్ టన్నుల గోదాంల నిర్మాణం

పత్తి మార్కెట్ లక్ష్మారెడ్డి వల్లే సాకారం

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నీ అసత్యాలే, ఎమ్మెల్యే ఇష్టరీతిగా మాట్లాడితే సహించం

జడ్చర్ల మార్కెట్ యార్డును సందర్శించిన బిఆర్‌ఎస్ నాయకులు

**జడ్చర్ల, జనవరి 26 ప్రభాతవార్త :** బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి శ్రీకారం చుట్టిందే మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అని లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలోనే మార్కెట్‌లో పెద్ద షెడ్ల నిర్మాణం చేపట్ట డం జరిగిందని జడ్చర్ల బిఆర్‌ఎస్ నాయకులు తేల్చి చెప్పారు. 2014లోనే షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన –మిగతా3లో..

# నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి : కలెక్టర్


జెండాకు సెల్యూట్ చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, జనవరి 26 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 77 వ గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదా నంలో ఏర్పాటుచేసినవేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా రూపుదిద్దుకునేందుకు భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా తయారు చేయబడి ఆమోదించబడిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీ నుండి అమలులోకి వచ్చి గణతంత్ర దేశంగా అవతరించిన విషయం మనఅందరికి తెలుసు అన్నారు. మనందరికి పండుగ రోజు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశమన్నా రు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమర వీ రులకు, రాజ్యాంగవేత్తలకు ఆమె జోహార్లు అర్పించారు. నారాయణపేట జిల్లా చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందిం దన్నారు. తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి ఉద్యో గాల కల్పన, నైపుణ్యాల పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో ఆడప డుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందనీ తెలి పారు. రూ.500లకే వంటగ్యాస్ పేదలకు రాష్ట్ర ప్రభు త్వం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి కార్యక్రమం. దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం 8 నెలల కాలంలో రుణమాఫీ 65 వేల 631మంది రైతులను 574 కోట్ల రూపాయలతో ఋణ విముక్తులను చేయటం జరిగిందని అన్నారు. రైతు భీమా పథకంలో భాగంగా 202526 పాలసీ సంవ త్సరానికి గాను ఒక లక్ష 18 వేల మంది అర్హులుగా నమోదు కాగా 261 మంది రైతులు చనిపోగ, చనిపో యిన ప్రతి రైతుకి రూ.5లక్షల చొప్పున మొత్తం 1,305 లక్షల రూపాయలను వారి యొక్క నామిని ఖా తాలలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా నారాయణపేట జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వ ర్యంలో 35 వేల లీటర్ల పెట్రోల్, డీజిల్ నిల్వ సామ ర్థంతో పెట్రోల్‌బంక్‌ను ముఖ్యమంత్రిచే నారాయణ పేట పట్టణం నందు 1.30కోట్ల రూపాయలతో ప్రారంభిం చబడి పూర్తిగా మహిళలచే విజయవంతంగా నడుపుతు న్నట్లు తెలిపారు. నీటిపారుదల మరియు ఆయకట్టు అభి వృద్ధి శాఖ (మఖ్తల్, నారాయణపేట మరియు కొడంగల్ ఎత్తి పోతల పథకం) మఖ్తల్, నారాయణపేట మరియు కొడంగల్ నియోజకవర్గాల్లోని 1,00,000 (లక్ష) ఎకరా లకు సాగునీరు అందించడానికి 2945.50కోట్ల అంచ నా వ్యయంతో ఎత్తిపోతల పథకం అమలుకు తెలంగాణ ప్రభుత్వం పరిపాలన అనుమతిని మంజూరు చేసిందనీ, ఇందుకు గాను భూసేకరణ నిమిత్తం ఇంజనీరింగ్ అధికా రులు 2705 ఎకరములకు రిక్విజిషన్ ఇచ్చారనీ కలెక్టర్ తెలిపారు. జనవరి 2026 మాసములో ప్రజా పంపిణి ద్వారా జిల్లాలో ఉన్న రేషన్ కార్డుదారులకు ఉచితంగా, బియ్యం పంపిణీచేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పౌరసరఫల సంస్థ ద్వారా రైతులతో కొనడంతో పాటు, క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ చెల్లించినట్లు తెలిపారు. ఆరోగ్య మహిళ పథకం ద్వారా ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న 8రకాల ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించేందుకు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రవేశపె ట్టారనీ తెలిపారు. వైద్యం, విద్య, చదువుల పండగ, రాజీవ్ విద్యుత్ జీవన పథకం, ఇందిరమ్మ –మిగతా3లో..

## బీజేపీలోకి బిఆర్ఎస్ మాజీ ఆర్గనైజేషన్ సెక్రటరీ

**నరేంద్ర మోడీ దేశ సంక్షేమ పాలనకు ఆకర్షితుడై పార్టీలో చేరిక**

**వనపర్తి,జనవరి 26 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం 30వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ ప్రముఖ నాయకుడు, గత కొన్నేళ్లుగా బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పట్టణ ఆర్గనైజర్ సెక్రటరీగా సేవలందించిన నాయకుడు నక్క మహేష్ సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈసందర్భంగా 30వ వార్డు బిఆర్ఎస్ నాయకులు నక్క మహేష్ స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో, బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో నక్క మహేష్‌కు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు, ముఖ్యంగా పేదలు–మధ్యతరగతి ప్రజలకు అందుతున్న లాభాలను చూసి బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై తాను భారతీయ జనతా పార్టీలో చేరినట్లు నక్క మహేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వనపర్తి మున్సిపాలిటీ ఎలక్షన్ కన్వీనర్ మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, సంస్థానగత కార్యదర్శి కేతూరి బుడ్డన్న, జిల్లా ఆఫీస్ సెక్రటరీ ఆకుపోకు కుమార్, మాజీ కార్యదర్శి రామ్మోహన్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, యువ మోర్చా నాయకులు కదిరి మధు, సీనియర్ నాయకులు వెంకటేష్ నాయుడు, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నల్లవతుల అరవింద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రాజు భాయ్, నరసింహ గౌడ్, నక్క రమేష్, రాసాల రమేష్, శైలేష్ కార్యకర్తలు, తదితరులు 30వ వార్డు ప్రజలు పాల్గొని నక్క మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



నక్క మహేష్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

## శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ఎన్నిక

**నూతన అధ్యక్షునికి అభినందనలు తెలియజేసిన రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

**శ్రీరంగాపూర్,జనవరి 26 ప్రభాతవార్త :** సోమవారం శ్రీరంగాపూర్ మండలం ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాల యం నందు సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షులు ఉపాధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బాలరాజును ఉపాధ్యక్షులుగా శివను ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడు తూ తనను అధ్యక్షునిగా ఏకగ్రీవం గా ఎన్నుకున్నందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఎలాంటి సమస్యలున్న తాను ముందుండి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని అన్ని కార్యక్రమాలను బాధ్యతగా నిర్వహిస్తానని తెలియజేయడం జరిగింది. నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన బాలరాజుకు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అభినందనలు తెలియజేయడం జరిగింది.

## విచ్చలవిడిగా మొరం తవ్వకాలు


**చీకటి పడగానే ట్రాక్టర్లు జెసిబిలతో మొరం రవాణా**

**నవాబుపేట, జనవరి 26 ప్రభాతవార్త :** అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతూ వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. అక్రమార్కులు అర్ధరాత్రి సమయంలో మొరం తవ్వకాలు జరుపుతూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. మండల పరిధిలోని రుద్రారం గ్రామ సమీపంలో అయ్యప్ప కొండ కింద మెయిన్ రోడ్డుకు కనిపించేలా ఉన్న ఏనెగుట్టను తవ్వుతూ అక్రమార్కుల ధన దాహానికి కొండలు, గుట్టలు కరిగిపోతుండగా, నిత్యం లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. మండలంలో ఈ అక్రమ బాగోతం 15 రోజులుగా యథేచ్ఛగా జరుగుతోంది. ప్రతి రోజూ జెసిబిలు ట్రాక్టర్లతో నిర్వహిస్తున్న అక్రమ దందా కారణంగా కనీసం రెండు లక్షల రూపాయల మేర చేతులు మారుతున్నట్టు సమాచారం. వ్యాపారులు అక్రమార్కుల జేబులు నిండుతున్నాయి. రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్న కారణంగానే సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ప్రతిరోజు అధికారులు చూసుకుంటూనే వెళతారని గ్రామస్తుల ఆరోపణ.

## మహనీయుల త్యాగాల ఫలితమే నేటి ఫలాలు

**కెసిఆర్ త్యాగ ఫలితం తెలంగాణ**


**వనపర్తి,జనవరి 26 ప్రభాతవార్త :** స్వాతంత్రం, సుపరిపాలన. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించింది అని ప్రజాబద్ధంగా, చట్టబద్ధంగా, నాగరికపాల న, ప్రజాస్వామ్య పాలన సాగించడానికి మహనుభావుడు డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అమలులోకి తెచ్చిన సందర్భంగా జనవరి26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. ఆ మహనీయుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ త్యాగ ఫలితంగానే తెలంగాణకు స్వాతంత్రం కెసిఆర్ వ్యూహం, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమతీరు, ఎన్నో త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల తెలంగాణ రాష్ట్ర సాధన జరిగింది అని అన్నారు. కెసిఆర్ పాలనతో తెలంగాణలో సుపరిపాలన జరిగి అభివృద్ధిలో అగ్రభాగాన తెలంగాణ నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అరాచకం రాజ్యమేలుతుంది. రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతపట్టుకొని విలువల గురించి మాట్లాడుతుంటే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యదేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందని అవినీతి, అరాచక పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడుపుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మున్సిపల్‌ఎన్నికల్లో అవినీతి సంక్షేమ నిరోధక కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ మంత్రి

## ఘనంగా రథోత్సవం

**ఉప్పునుంతల, జనవరి 26 ప్రభాతవార్త :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వెల్టూరు గ్రామంలో శ్రీ అలివేలు మంగ సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముగింపు రోజైన సోమవారం వేకువజామున ఘనంగా రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ రకాల పూలతో అలంకరించిన రథోత్సవాన్ని ఆలయం నుంచి గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న రచ్చ కట్ట వరకు రథం (తేరు) వారి జన సమూహం మధ్య కేరింతలతో మార్మోగింది. ఆలయ కమిటీ చైర్మన్ కూచు కుళ్ళ పద్మనాభ రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, ఉప సర్పంచ్ ఉప్పరి మల్లయ్య, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రథోత్సవాన్ని తిలకించేందుకు వెల్టూరు గ్రామంతోపాటు కొరటికల్, ఈరట్వాన్ పల్లి, లత్తి పూర్, పెనిమిళ్ళ, అయ్యవారి పల్లి, పిరట్వాన్ పల్లి, సూర్యతాండ, వెల్టూర్ తాండల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ చైర్మన్ కుచు కుళ్ళ పద్మనాభ రెడ్డి, గ్రామ సర్పంచు చింతోజు వెంకటేష్, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వెల్టూర్‌లో ఘనంగా రథోత్సవం

## ముగ్గురు బిఎల్‌ఓలకు బెస్ట్ అవార్డులు

**ధన్వాడ, జనవరి 26 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వహించిన జాతీయ జెండా కార్యక్రమంలో ఉత్తమ సేవలకుగాను యంనోని పల్లి బిఎల్ఓ బోయ సులోచన, కంసాన్పల్లి బిఎల్ఓ బోయ కురుమమ్మ, మందిపల్లి బిఎల్ఓ జానకమ్మలకు బి ఎల్ ఓ బెస్ట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను ధన్వాడ ఎమ్మార్వో సింధుజ చేతుల మీదుగా అందజేశారు. ఓటర్ల నమోదు, ఓటర్ జాబితా సవరణలు, ఎన్నికల విధుల్లో నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు గుర్తింపుగా ఈ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సింధుజ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బిఎల్‌ఓలకు అవార్డులు అందజేస్తున్న దృశ్యం

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వనపర్తి, జనవరి 26 ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 8:00 గంటలకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగరవేసి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. పోలీసు అధికారులకు సిబ్బందకి, ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుఉద్యోగం రావడం అదృష్టంగా భావించి సక్రమంగా విధులు నిర్వహించి, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ప్రజల్లో పోలీసు అధికారులు సిబ్బంది మమేకమై విధులు నిర్వహించినప్పుడే, ప్రజలకు ఎప్పుడూ గుర్తుండిపోతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశా నిర్దేశం చేశారు, రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వహిస్తున్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం ప్రజలకు నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ఈ మానవ జన్మకు సార్థకత ఉంటుందని తెలిపారు. ఈ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డిఎస్పీ, బాలాజీ, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునందన, వనపర్తి సీఐ రత్నం, కొత్తకోట సీఐ రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది, పోలీసు కార్యాలయ సిబ్బంది, సాయుధ పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ

**ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**శ్రీరంగాపూర్, జనవరి 26 ప్రభాతవార్త :** శ్రీరంగపురం మండలంలో వివిధ గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



జెండాను ఎగురవేస్తున్న తహసిల్దార్ రాజు

**పాలమూరు రెడ్డి సేవా సమితి కార్యాలయంలో..**

**మహబూబ్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, ప్రచార కార్యదర్శినల్లమద్ది సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఉదయశ్రీ, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, కిష్టారెడ్డి, రామకృష్ణారెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు మల్లు సరస్వతి, కోశాధికారి శోభ, వరలక్ష్మి ్మ, శ్రీలత, కవిత ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



పాలమూరు రెడ్డి సేవా సమితి గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు..**

**గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి**

**మల్దకల్ జనవరి 26, ప్రభాతవార్త :** మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ఎగురవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతులు అలాగే పంచాయితీ సిబ్బందికి డ్రెస్ కోడ్ అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో పురవీధులలో చెట్లకు రంగులు వేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగరేసిన సర్పంచ్

**ఆత్మకూర్‌లో..**

**ఆత్మకూర్ జనవరి 26, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో శ్రీపాదూ తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ చాంద్ పాషా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ చెక్కి శశిధర్ తదితరులు జాతీయ గీతాన్ని ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమవంతు దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని కొనియాడారు. అంతకుముందుగా పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తెల్లవారుజాము నుంచి ప్రభాతభేరి నిర్వహిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ గీతాల పనుల ద్వారా జరుపుకున్నారు. పట్టణంలోని ఎన్.వి.రామన్ పాఠశాల, శ్రీ వాణి పాఠశాల, ప్రగతి ఉన్నత పాఠశాల తదితర పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు మరియు క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యాలు బహుమతులను అందజేశారు. ముఖ్యంగా శ్రీవాణి పాఠశాలలో దేశ రక్షణ కోసం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన శకటాలను ప్రదర్శిస్తూ ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించారు.




శ్రీవాణి పాఠశాలలో ఆపరేషన్ సింధూ శకటం ప్రదర్శించిన దృశ్యం

**అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవ వేడుకలు**

**జెండాను ఎగురవేసిన అధ్యక్షులు యం.శంకర్**

**నర్వ,జనవరి 26 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో సోమవారము అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతూ జనవరి 26 రోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. జాతీయ జెండా ఎగురవేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ చట్టాలను గౌరవిస్తూ ఆ మహనీయుని బాటలో ప్రతి ఒక్క భారతదేశ పౌరుడు ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.శశికళ రవి, ఉపసర్పంచ్ మ్యాతరి గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల్ హెన్నా, ఉపాధ్యాయులు రాధారాణి, పంచాయతి కార్యదర్శి రమేష్, గ్రామస్తులు కేఎన్. స్వామి, యం.నారాయణ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, ఖాజమైనోద్దీన్, యన్. వెంకటేష్, తాయప్ప గౌడ్, పింజరి మౌలాలి, గడ్డమీద శ్రీను, పి.ఆనంద్, బి. రవికుమార్, నాగేష్, గడ్డమీద ఆనంద్, కె. అంజి, హోటల్ ఖాజా, రామాంజనేయులు గౌడ్, మైబు, జి.బాలప్ప, ఫయాజ్, పి.రమేష్, కమిటి సభ్యులు నౌసూ, వెంకటయ్య, యోసేపు, మ్యాతరి రాము, మ్యాతరి చెన్నప్ప, నరసింహా, రుక్మోద్దీన్, వడ్ల రాములు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా**

**వీపనగండ్ల జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పాటు గ్రామ పంచాయతీల నూతన సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కె రాణి జాతీయ జెండాను ఎగురవేసి జెండా కున్న ప్రాముఖ్యతను ఆమె వివరించారు. మనకు గణతంత్ర దినోత్సవం గా ఏర్పాటు చేసుకున్న ఈ దినం జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్రం కోసం పోరాటం చేసిన త్యాగదనులను నెమరు వేసుకోవాలని ఆమె సూచించారు. అంతేగాక మన దేశ సార్వభౌమత్వం ఉన్న ప్రాముఖ్యతను రాజ్యాంగాన్ని రాసుకొని దాన్ని ప్రకారంగా మన భారతదేశ లౌకిక రాజ్యాంగ ప్రకటించుకోవడం జరిగిందని అందులో ఉన్న నిబంధనల ప్రకారం మనం మర్చిపోవడం జరుగుతుందని ఆమె అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాఘవేంద్ర వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ గ్రామపంచాయతీ దగ్గర సర్పంచ్ మీసాల పార్వతమ్మ జెండాను ఎగరవేశారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది.




గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఉప్పునుంతల ఫార్మసిస్టు, కానిస్టేబుల్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డు

**ఉప్పునుంతల, జనవరి 26 ప్రభాతవార్త :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వేడుకల్లో ఉప్పునుంతల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా విధులు నిర్వహిస్తున్న కుమార చారి, ఉప్పునుంతల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఉడుతనూరి లింగంనకు ఉత్తమ ప్రతిభ అవార్డు లభించడం గర్వకారణంగా నిలిచింది. ప్రజారోగ్య సేవల్లో ఆయన అందిస్తున్న నిరంతర కృషి, బాధ్యతాయుత సేవాభావాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కరించింది. అదే విధంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ అవార్డు గ్రహీత ఉడుత నూరు లింగం, కుమార చారి లు మాట్లాడుతూ తనను ఎంపిక చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్‌కు, జిల్లా డీఎంహెచ్ఓ రవి కుమార్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకుంటున్న ఫార్మసిస్ట్ కుమార చారి

## గెలుపే లక్ష్యంగా సాగాలి

**పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్**

**కర్ణాటకకు తరలిన పియు పురుషుల క్రికెట్ జట్టు కు అభినందన**

**మహబూబ్‌నగర్,జనవరి 26 ప్రభాతవార్త :** క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ క్రికెట్ పురుషుల జట్టు జెఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైసూర్ కర్ణాటకలో జరుగు ఈనెల 27నుంచి ఫిబ్రవరి5వరకు జరిగే పోటీల్లో పాల్గొంటుందని ఇందులో ఎంపికైన క్రీడాకారులను పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్‌ని ప్రత్యేకంగా అభినందించి ట్రాక్ షూట్ టీం యూనిఫామ్‌ను అందించి పాలమూరు యూనివర్సిటీ గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు ఆడాలని ఆడి పాలమూరు యూనివర్సిటీకి బంగారు పతకాలను అందించాలని వాటికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అలాగే యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ క్రీడాకారులు నిరంతరం ప్రాక్టీస్ చేసి క్రీడల్లో ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.ఎన్ చంద్ర కిరణ్, యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా.వై శ్రీనివాసులు కోచ్ అబ్దుల్లాతో పాటు క్రీడాకారులు ఉన్నారు.



క్రికెట్ జట్టును అభినందిస్తున్న దృశ్యం

## దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర, జనవరి 26 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కూటీలు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దివ్యాంగులు సమాజంలో మంచిగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్న దేవరకద్ర ఎస్సై నాగన్నకి, దేవరకద్ర మున్సిపాలిటీ కమిషనర్ నరేష్ బాబుకి ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల మహిళా శిశు సంక్షేమ అధికారులు తెలుగు వెంకటేష్, దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే

## అయ్యవారిపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

**ఉప్పునుంతల, జనవరి 26 ప్రభాతవార్త :** మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనానికి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్మించనున్న భవనానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ మహేష్ ,పంచాయతీ కార్యదర్శి జైపాల్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా అయ్యవారిపల్లి తండాలో కుర్చీల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## దేశభక్తి నాయకుల వేషధారణతో అలరించిన చిన్నారులు

**ధన్వాడ, జనవరి 26 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం కంసన్ పల్లి గ్రా మం లోని ప్రభుత్వ పాఠశాలలో దేశ భక్తి భావాలను పెంపొందించే ఉద్దేశం తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్ర బోస్, భగత్‌సింగ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తదితర దేశభక్తి నాయ కుల వేషధారణలో సందడి చేశారు. దేశానికి సేవ చేసిన మహానీ యుల జీవిత చరిత్రలు, త్యాగాలు, ఆశయాలను విద్యార్థులకు తెలియ జేసేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించా రు. పాఠశాల యాజమాన్యం కూడా భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది.



## ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సన్మానం ..

**మల్దకల్ జనవరి 26, ప్రభాతవార్త:** ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు సేవలు అందించిన మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సోమవారం కళాశాల ఆవరణలో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు వారు చేసిన సేవలు పట్ల ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో ఈవో సత్య చంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి ,సీతారాం రెడ్డి , చంద్రశేఖర రావు, వీరారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి భాగం..**
టీకాలు, అంటువ్యాధుల నివారణ వంటి వాటి మీద కృషి జరుగుతోంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఈ సంవత్సరం 15 వేల మందికి 47 కోట్ల ఖర్చుతో ఉచిత శస్త్ర చికిత్సలు చేశాం. రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పిహెచ్‌సిలలో సౌకర్యాలను పెంచడానికి పరిశ్రమలతో అనుసంధానం చేస్తూ అడాప్ట్ పీహెచ్ సి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పాఠశాలల్లో మంచినీటి సదుపాయం, విద్యుద్దీకరణ, మరుగుదొడ్ల మరమ్మతులు చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకం క్రింద 60 వేల మంది విద్యార్థులకు భోజనం, అదనంగా రాగి జావ, 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అమలవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఎఫ్ఎల్ఎన్., ఏఐ ల్యాబ్స్, ఆస్ట్రో ల్యాబ్స్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయి. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ముఖ్యమంత్రి 200 కోట్లతో ఐఐఐటి, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకి, 20.50 కోట్లతో ఎంవిఎస్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. యువజన, క్రీడల శాఖ ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో 2500 మందికి శిక్షణ ఇచ్చాం. సీఎం కప్ 2025 క్రింద గ్రామ, మండల, అసెంబ్లీ జిల్లా స్థాయిలలో పోటీలు ప్రారంభించాం. జిల్లాలో రూ.16 కోట్లతో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఇండోర్ ఓపెన్ జిమ్, ఒలంపిక్ స్టేడియం లో సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషనింగ్ సిస్టం పనులు ప్రారంభించబోతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలు జిల్లాలో అన్ని సంక్షేమ శాఖల ద్వారా మొత్తం 81 రెసిడెన్షియల్ పాఠశాలలు/ కళాశాలలు, వసతి గృహాలు నిర్వహించబడుతున్నాయి.వీటిలో సౌకర్యాలు మెరుగు పరచడానికి నిరంతర చర్యలు తీసుకుంటున్నాం. అన్ని శాఖల ద్వారా దాదాపు 24 వేల మంది విద్యార్థులకు 18 కోట్ల రూపాయల పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరి చేశాం. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా 979 ఎస్.సి./ ఎస్.టి విద్యార్థులకు ఇప్పటి వరకు నాలుగున్నర కోట్లు ఖర్చు, అంబేద్కర్ విదేశీ విద్యా నిధి పథకంలో ఐదుగురు ఎస్.సి./ ఎస్.టి విద్యార్థులకు 50లక్షలు మంజూరు చేయడం జరిగినదన్నారు. బి.సి. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు స్టైపెండ్ మరియు బుక్ ఫండ్‌తో పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం ఉర్దూ ఘర్, షాదీ ఖానా, ఇతర పనులకు 45 కోట్లు మంజూరు చేసింది. క్రిస్టియన్ పండుగకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ క్రింద అంగన్వాడి కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాల"గా మార్పు చేసి ప్రీస్కూల్ సిలబస్ అమలు చేస్తున్నాం. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా 1163 అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులు,బాలింతలకు భోజనం అందిస్తున్నాం.దివ్యాంగులు, వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రజావాణి ప్రారంభించాం. 986 దివ్యాంగులకు అలింకో ద్వారా ఉపకరణాలు అందజేశాం.వయోవృద్ధుల కోసం ప్రణామ్‌డేకేర్ సెంటరును ప్రారంభించాం. మద్యనిషేధ, ఆబ్కారి శాఖ ద్వారా జిల్లాలోని అన్ని స్టేషన్ల పరిధిలో డ్రగ్స్/గంజాయి వాడకం వలన వచ్చే దుష్పరిణామాలపై అవగాహన సదస్సులు నిర్వహించాం. నషా ముక్త్ భారత్ లో ప్రతీ మండలానికి కమిటీ వేసి అవగాహన సదస్సులు నిర్వహించాం.నీటి సరఫరా మెరుగుదల కోసం జడ్చర్ల మున్సిపాలిటీకి 47 కోట్ల రూపాయలు, భూత్పూర్ మున్సిపాలిటీకి 17 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. జడ్చర్ల, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకి పార్కులు, ఇతర సౌకర్యాల కోసం కూడా నిధులు మంజూరయ్యాయి.జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగానికి, వైద్యులకు, పారిశుధ్య కార్మికులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణా విజన్ 2047 నేపథ్యంలోజిల్లాను అభివృద్ధి పథంలో నిలపడానికి అందరి సహకారంఅవసరమని కలెక్టర్ కోరారు.

## సీఎంఆర్ఎఫ్‌తో భరోసా..

**మొదటి పేజీ తరువాయి భాగం..**
ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యూత్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, కార్యదర్శి సల్మాన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అంజద్, సయ్యద్ షేక్ ఉమర్,మునీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లీడర్ రఘు, డీలర్ రఘు, గంజి ఆంజనేయులు,అర్షద్, అనుపఆంజనేయులు, పీర్ మహ్మద్ సాదిక్, దోమ పరమేశ్వర్, మోయిజ్, అబ్దుల్‌హక్, అక్బర్, అలీం, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి : కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం..**
మహిళ శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, జిల్లాలో పారిశుద్ధం, వన మహోత్సవం, ఉచిత చేప పిల్లలు పంపిణీ, మిషన్ భగీరథ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తో పాటు మిగతా శాఖలలోసాధించిన అభివృద్ధిపై మాట్లాడారు. శాంతి భద్రతల నిర్వహణలో ఆహర్నిశలు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ శాఖలలో, స్వచ్ఛంద సంస్థల లో ఉత్తమ సేవలందించిన అధికారులు ఉద్యోగులు సిబ్బందికి ఎస్పీతో కలిసి కలెక్టర్ ఉత్తమ సేవ ప్రశంసాపత్రాలను అందజేశారు. పరేడ్ మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిఎస్పి నల్లపు లింగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్, ఆర్డిఓ రామచంద్రనాయక్, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి భాగం..**
యాంత్రీకరణ ద్వారా వ్యవసాయంలో సమయ పొదుపుతో పాటు నాణ్యమైన ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. మొత్తం వ్యయం రూ. 12,38,000 విలువచేసే 13 యంత్రాలకు ప్రభుత్వ సబ్సిడీ రూ.5,26,000 అందజేశారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా రైతులు ప్రభుత్వానికి, వ్యవసాయశాఖఅధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (మహబూబ్‌నగర్ రూరల్) బి. రాంపాల్, మండల వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, కె.శృతి, కిరణ్ కుమార్, ధర్మాపూర్ గ్రామ సర్పంచ్ రాజుగౌడ్, చౌదర్ పల్లె సర్పంచ్ మేస్త్రి రంగయ్య పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి

**మొదటి పేజీ తరువాయి భాగం..**
మిగతా కట్టెన తాడుతో కట్టి వదిలేశారు. నిరక్ష్యంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. గత ఎన్నో సంవత్సరాలుగా ఆ దిమ్మె ఎండకు ఎండుతూ వానకు నానుతూ పుచ్చు పట్టడంతోనే ఇవాళ జెండా ఎగరేస్తున్న సమయంలో విరిగిపడిందని పలువురు వ్యక్తం చేశారు. కనీసం జెండా కట్టెను సరీ అధికారులు రిపబ్లిక్ డే సందర్భంగా హడావుడిగా జెండా ఏర్పాట్లును చేశారు. అధికారులు ఆ జెండా దిమ్మెను కర్ర పరిశీలించకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటన పై జాతీయ జెండాకు అవమానం జరిగిందని అధికారులు పూర్తి నిరక్ష్యంగా వ్యవహరించాలని సోషల్ మీడియాలో ఆరోపణలు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి డా.వాకిటి శ్రీహరికి త్రుటిలో ప్రమాదం తప్పింది.అయితే ఆయన పక్కనే ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కున్సి నాగేందర్ కాలి బొటనవేలు పై పడటంతో వేలుకు దెబ్బ తాకింది. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయనను జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**వెల్దండ, జనవరి 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు వెంకటయ్య (55) విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్దండ ఎస్ ఐ కురుమూర్తి తెలిపారు.. వెల్దండ ఏస్ ఐ కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం గత నెల 21న వ్యవసాయ పొలంలో మరమ్మతుకు గురైన ట్రాన్స్ ఫార్మర్ వద్ద హెడ్ పీస్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంతో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు . వెంకటయ్య భార్య తిరుపతమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయానికి కుర్చీలు అందజేత

**వెల్దండ, జనవరి 26 ప్రభాతవార్త :** మండలంలోని అల్లంతోట బావితాండ గ్రామ పంచాయతీకి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రవీందర్ నాయక్ రూ.5000లతో 10 కుర్చీలను గ్రామ సర్పంచ్ రోజా అరుణ్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం గణతంత్ర దినోత్సవం రోజు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రోజా అరుణ్ నాయక్, రవీందర్ నాయక్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ ఫుల్ సింగ్, పంచాయతీ కార్యదర్శి నంద కిషోర్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మారుమోగిన జాజాపూర్

**నారాయణ పేట, జనవరి 26ప్రభాతవార్త :** నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలో శివ స్వాముల మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. సోమవారం పకీరప్ప-కురువ సాయి కుమార్ నివాసంలో గురుస్వామి శివశ్రీ డా.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం జరిగింది. శివలింగానికి భస్మాభిషేకం, చందనాభిషేకం, బిల్వాష్టక అర్చనలతో పాటు క్షీరాభిషేకం చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శివ స్వాములు భక్తి గీతాలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణం సృష్టించారు.నందికోలు ఆటలు,ఖడ్గ విన్యాసాలతోస్వామివారికి నైవేద్యం సమర్పించారు.మంగళహారతి అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. గురు స్వాములు, శివ స్వాములు, మహిళలు, గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే లక్ష్యం

◆ **గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**
◆ **ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**గద్వాల జనవరి 26, ప్రభాతవార్త:** ప్రభుత్వసంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జోగులాంబ గద్వాల జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. ఈ వేడు కలకు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులను, పురప్రముఖులను, అధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటిదాకా జోగుళాంబ గద్వాల జిల్లాలో 2,61,46,000 మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, రూ.99.14 కోట్లు విలువైన లబ్ది పొందినట్లు తెలి పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య పరిమితిని రూ.5 లక్షలనుంచి రూ.10లక్షలకు పెంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా జోగుళాంబ గద్వాల జిల్లాలో 13,450 మందికి వైద్య సేవలు అందించామని, దీనికి రూ.36.87 కోట్లు వ్యయము చేయడం జరిగిందన్నారు. గద్వాల జిల్లాలో 58,113 రైతులకు సంబంధించిన పంట ఋణాలు రూ.513.99 కోట్లు మాఫీ చేయబడ్డాయని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.12,000 చొప్పున రైతులకు పంటలకు ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తోందన్నారు.ఈ పథకం కింద జోగు ళాంబ గద్వాల జిల్లాలో1,69,299 రైతులకు రూ.268.84 కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమఅయినట్లు చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి వానాకాలంలో 86 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 14,200 రైతుల నుంచి 97,165 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి, రూ.232.13 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు.అదనంగా క్వింటాల్‌కు రూ.500బోనస్ కింద 29.50 కోట్లు జమ చేశామని తెలిపారు. జిల్లాలో 1లక్ష 87 వేల 327 రేషన్ కార్డుదారులకు, 6,65,317 మంది సభ్యులకు జనవరి 2026లో 4,174 టన్నుల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయబడిందని తెలిపారు. పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు "ఇందిరమ్మ ఇండ్లు" పథకం ప్రారంభించబడిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 6,405 ఇండ్లు మంజూరు చేయబడగా, 43 ఇండ్లు పూర్తయ్యాయని, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే ఇంటికి ఉచిత వెలుగులు అందజేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 86,243 ఇండ్లకు లబ్ధి చేకూరగా, రూ.2.01 కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఆడబిడ్డల కోసం ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలోని 500 రూపాయలకే వంట గ్యాస్" కార్యక్రమం 2024 ఫిబ్రవరి 27న ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 95,857 మంది లబ్ధి పొందారన్నారు. ఈ పథకానికి ప్రభుత్వం రూ.8.02 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేసి, భూ లావాదేవీలను సులభతరం చేసిందని పేర్కొన్నారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా గద్వాల బాల భవన్, వివిధ పాఠశాలల చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్, ఇతర అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.208.87 కోట్ల విలువైనబ్యాంకు రుణాల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,బండారి భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, వివిధ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తున్న కలెక్టర్


ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న డాక్టర్ శ్యామ్

## బిఆర్ఎస్ హయాంలో 5000 మెట్రిక్ టన్నుల గోదాంల నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి భాగం..**
చేయడం జరిగిందని, మొన్న ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులకు బీఆర్ఎస్ హయంలోనే ప్రతిపాదనలు పంపినవే ని చెప్పారు. గతంలో మంజులైన పనులకే రెండేళ్లుగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శంకుస్థాపనలు చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. జడ్చర్ల ఎమ్మెల్యేగా తొలిసారి లక్ష్మారెడ్డి గెలిచినపుడు ఇరవై ఎకరాల స్థలంలో కాటన్ మార్కెట్ ఏర్పాటు చేయించారు. దాతలను ఒప్పించి ఉచితంగా కాటన్ మార్కెట్ కి స్థలం ఇప్పించారని పేర్కొన్నారు. ఎంతోమంది ప్రయత్నించిన సాధ్యం కాని కాటన్ మార్కెట్ మా లక్ష్మారెడ్డితోనే సాధ్యమైందన్నారు. ముడా ఏర్పాటు చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం..దానివల్లే ఇవాళ మీరు చేస్తున్న అభివృద్ధి పనులకు నిధులు వస్తున్నాయి.ముడా లేకపోతే అభివృద్ధి పనులు నిధులే లేవని, రెండున్నర ఏండ్లలో ప్రత్యేకంగా జడ్చర్లకు మీరు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ఎంతసేపు మాజీమంత్రి మీద ఏడవడం ఎందుకని, ఎమ్మెల్యే ఇంకెన్ని రోజులు దుష్ప్రచారం చేస్తూ కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి లక్ష్మారెడ్డి పై ఆదివారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాదేపల్లి జాతీయ వ్యవసాయ మార్కెట్ యార్డులో షెడ్లు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం లో భాగంగా మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే ఇలాంటి అభివృద్ధి పనులు చేయలేదని కబ్జాలపై ఉన్న దృష్టి అభివృద్ధిపై లేదని తీవ్రంగా వ్యాఖ్యానించారు గతంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పదేళ్ళ పాలనలో షెడ్లు నిర్మించార అనిఎమ్మెల్యే ప్రశ్నించారు. సోమవారం జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా కలిసి సోమవారం బాదేపల్లి జాతీయ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు చేరుకున్నారు, ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో షెడ్డులను సందర్శించారు, అనంతరం 2014 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యేగా డాక్టర్ సి లక్ష్మారెడ్డి ఉన్న సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న హరీష్‌రావు చేతుల మీదుగా నాలుగుకవర్ షెడ్లు నిర్మాణానికి 2.కోట్ల 75 లక్షల వేల రూపాయల తో శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని బిఆర్ఎస్ నాయకులు పత్రిక ముఖంగా చూపించారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తన కడుపులో ఉన్న విషాన్ని బయటకు పెట్టాడని మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి అన్నారు, జడ్చర్ల అభివృద్ధి ప్రదాత డాక్టర్ సి లక్ష్మారెడ్డిపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు,జడ్చర్ల పట్టణ కేంద్రంలోని పద్మావతి కాలనీ, సరస్వతీ నగర్ కాలనీ, సిగ్నల్ గడ్డ, వెంకటేశ్వర కాలనీ, రంగారావుతోట, వంటివి కాంగ్రెస్ పార్టీ హయాంలోని ఏర్పడ్డ కాలనీలు అని పేర్కొన్నారు.

మరిఈ కాలనీలో 10 భూములు తనఖా రూపంలో ఎక్కడ కేటాయించలేదని ఎమ్మెల్యే చెబుతు న్నారని మరి రెండు సంవత్సరాలు ఎమ్మెల్యేగా గెలిచి అవుతుం దని మున్సిపల్‌కమిషనర్‌ను దగ్గరకు పిలుచుకొనిఎమ్మెల్యే సమాచారం తెలుసుకోవాలని ఎక్కడ 10భూములు తన చేయ లేదు సరైన సమాచారం సేకరించి మాట్లాడాలని బిఆర్ఎస్ సీని యర్ నాయకుడు రామ్మోహన్ అన్నారు, జడ్చర్లలో సర్వేనెంబర్ 443. 443/ఆ.449,సర్వే నెంబర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఒక పెద్ద వెంచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంచర్ ఏర్పాటు చేశారని అదిఎవరు చేశారు, తెలుసుకొని చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్‌నాయకులు రామ్మోహన్‌డిమాండ్ చేశారు, జడ్చర్ల మున్సిపల్‌కౌన్సిలర్లపై బిఆర్ఎస్ నాయకులు పైకి పదేపదే వ్యాఖ్యాలు చేయడం సరైన పద్ధతి కాదని అవి మానుకోవాలని ఆధారాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకో వాలనిఎమ్మెల్యేకు రామ్మోహన్ సూచించారు, కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకుల అవినీతిపై చర్యలు తీసుకుంటామంటే సిద్ధం అని పేర్కొన్నారు.

## డీకే అరుణ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ డీకే అరుణ

**గద్వాల జనవరి26, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో గద్వాల పట్టణానికి చెందిన పలువురు బీజేపీ పార్టీ లో చేరారు. సోమవారం డికె. బంగ్లా లో 32వ వార్డులోని వివిధ పార్టీల నుండి బీజేపీ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి డీకే అరుణ, జిల్లా యువనాయకురాలు స్నిగ్ధారెడ్డిలు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీజేపీ పార్టీలో చేరిన వారిలో సద్దల జ్యోతి,సద్దల కృష్ణ, సద్దల జయన్న, సద్దల నరసింహులు, సద్దలరాజు, వడ్డే తిమ్మన్న, వడ్డే ఈశ్వర్, వడ్డే నాగేష్,రంగస్వామి, నవీన్, పరుష, వీరేశ్,సద్దల శ్రీను, సద్దల రవి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డికె. అరుణమ్మ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ముందుకెళ్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వనిధులతోనే గ్రామాలు,పట్టణాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. బీజేపీ పార్టీ నీ ప్రజలు మరింత ఆదరించాలని డీకే అరుణ పిలుపునిచ్చారు. గద్వాల మున్సి పాలిటీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించా లని,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.

## నేడు బ్యాంకుల బంద్

**ఐదు రోజుల పని దినాలను కోరుతూ ఉద్యోగుల సమ్మె... నిలిచిపోనున్న లావాదేవీలు**

**మహబూబ్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త:** వారానికి 5 రోజుల పని దినాలను డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంకు యూనియన్ (యుఎఫ్‌బియు) ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలనిసెంట్రల్ బ్యాంక్ అసోసియేషన్ నాయకులు తిరుమల్‌రెడ్డి, ఎం.ఆర్ జైకర్, బి నరేష్ కుమార్ కోరారు. నేటి సమ్మె కారణంగా బ్యాంకు కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. నగదు డిపాజిట్లు, విత్ డ్రాయల్స్, చెక్కుల క్లియరెన్స్ వంటి సేవలు మంగళవారం నిలిచిపోయే అవకాశం ఉంది.

## నూతన అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన

**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 ప్రభాతవార్త :** వనపర్తి మండలం మెంటే పల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి దీదిది అధ్యక్షులు శివసేన రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన వారికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. అన్ని విధాల గ్రామ అభివృద్ధి సాధించేలా ఇటీవల ఎన్నికైన సర్పంచ్ లు పనిచేయాలని వారన్నారు. గ్రామాభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారా లభించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ప్రతి సమస్య వాళ్ళ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని వారు సర్పంచ్ రాములు కు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండో మాజీఅధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎత్తం రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. వికలాంగులకు ఉపకరణాల అందించిన ఎమ్మెల్యే పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన పలువురు దివ్యాంగులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిపలు ఉపకారణాలను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ శాఖ నుంచి మంజూరైన స్కూటీ బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, లాప్‌టాప్‌లను అందజేశారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, సురేందర్ గౌడ్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

## హక్కులతో పాటు విధులు గుర్తించాలి

◆ **మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి**
◆ **ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**


జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ జానకి, పోలీస్ అధికారులు

**మహబూబ్‌నగర్ క్రైమ్, జనవరి 26 ప్రభాతవార్త:** రాజ్యాంగం మనకు అందించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలను గుర్తించాల్సిన అవసరం ఉందని మహబూబ్నగర్ ఎస్పీ జానకి ధరావత్ అన్నారు. పోలీస్ సిబ్బంది అందరూ కూడా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబద్ధత, విలువలు,క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ సిబ్బందికి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గణతంత్ర విలువలను కాపాడుకుంటూ సమాజాభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌కు కుర్చీల అందజేత

**రాజాపూర్, జనవరి26 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన 6వ వార్డు సభ్యులు మంగలి వర్షిత యాదగిరి తమ ఉదారతను చాటుకున్నారు. రాజాపూర్ గ్రామంలోని నాలుగవ అంగన్‌వాడి కేంద్రానికి 20 చిన్న కుర్చీలు, రెండు పెద్ద కుర్చీలు అందజేశారు. విద్యార్థులకు కుర్చీలు లేనందున ఈ నిర్ణయం తీసుకున్నామని,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కుర్చీలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలి

**ఖిల్లాగణపురం జనవరి26, ప్రభాతవార్త:** జర్నలిస్టులు ఐకమత్యంతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని టి యు డబ్ల్యూ జె ఐ జేయు జిల్లా అధ్యక్షులు డి మాధవరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జర్నలిస్టుల భవనం ఆవరణలో 77వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మండల కేంద్రంలోని జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ఉండడం చాలా సంతోషకరమని ఐకమత్యంతో భవనాన్ని నిర్మించుకొని జండా ఆవిష్కరణ చేయడం చాలా బాగుందని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యల కోసం ముందుండి పోరాడతానని చెప్పారు. అంతకుముందు మండల జర్నలిస్టుల అధ్యక్షులు కృష్ణయ్య జండా ఆవిష్కరణ చేశారు అనంతరం జిల్లా అధ్యక్షులు మాధవరావును శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో రథసప్తమి వేడుకలు

**బిజినేపల్లి, జనవరి26 ప్రభాతవార్త:** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రథసప్తమి వేడుకల సందర్భంగా భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని ఆలయ అభివృద్ధి కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించడానికి భక్తులు పోటెత్తారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామివారి వాహనసేవ వైభవంగా సాగింది. మంగళవారం తెల్లవారుజామున శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించిన రథంపై గ్రామ పురవీధులగుండా ఊరేగించారు.రథసప్తమి వేడుకల్లో భజనలు, కోలాటాలు సంకీర్తనల మధ్య రథసప్తమి వేడుక అధ్యంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.వివిధ జిల్లాల నుంచి హాజరైన భక్తజనానికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లతో పాటు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జున్ను సోలార్ కంపెనీ ఎండి జున్న శేఖర్ రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ మనుసానివిష్ణుమూర్తి, ఈవో రంగారావు,ప్రధానఅర్చకులుకురవి రామానుజాచార్యులు,సర్పంచ్ బోనాసి రామకృష్ణ, మాజీ ఎంపీపీ పి.శ్రీనివాస్ గౌడ్,పతంజలి యోగ సమితిరాష్ట్ర అధ్యక్షులు వస్పురిశివుడు,ఉప సర్పంచ్ శ్రీని వాసులు. మాజీ ధర్మకర్తల సభ్యులు గాడి సురేందర్, సొప్పరి బాలస్వామి, బోనాసి పెద్దకూర్మయ్య, జగదీష్,కొంకలి మధు, రవీందర్‌రెడ్డి, దేవాలయసిబ్బంది బాబయ్య,శివకుమార్, అర్చకులు జయంత్,శుక్ల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న గోపాలమిత్ర రామకృష్ణ

**కోయిలకొండ జనవరి 26 ప్రభాతవార్త:** జిల్లా పశుసంవర్ధక శాఖలో ఉత్తమ సేవలు నిర్వహించిన కోయిలకొండ మండల గోపాల మిత్ర రామకృష్ణకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న గోపాలమిత్ర రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ పశువులకు సేవలు అందించినందుకు నా సేవలను గుర్తించి నాకు అవార్డు ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉత్తమ అవార్డు ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఉత్తమ అవార్డు అందుకున్న రామకృష్ణను తోటి గోపాల మిత్రులు అభినందించారు.

## షబానా బేగం, సత్తార్‌కు ఎమ్మెల్యే అభినందన

**జడ్చర్ల, జనవరి26 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఈజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ఆఫీస్ అసిస్టెంట్‌గా గత తొమ్మిది సంవత్సరాలుగా అంకితభావంతో సేవలు అందిస్తున్న షబానా బేగంను ఆమె విశిష్ట సేవలకు గాను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగా అజ్మీరి చేతుల మీదుగా ఆమెకు ఉత్తమ సేవా అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక సంస్థల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి షబానాబేగంను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇతిమాద్ పత్రిక జడ్చర్ల ప్రతినిధి మహమ్మద్ సత్తార్ ఆశిక్‌ని ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ జర్నలిజంలో అందిస్తున్న సేవలకుగాను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మిన్హాజుద్దీన్, బాదేపల్లి సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ గౌడ్, సయ్యద్ ఇక్బాల్, సర్ఫరాజ్ అహ్మద్ అడ్వకేట్, ఖాజా పాషా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

